# గొలుసు కథ-8 థ్రిల్

ప్రణవి

శర్మ గొడవ చేశాడు. అనుకున్న ప్రకారం కార్యక్రమం జరగడం లేదని. "వెంకోజీ యింట్లో భోజనాల తర్వాత మా యింట్లో భోజనానికి రావాలి. ఈ లోగా మాస్టారు గారి వూళ్ళో రాముల వారి కళ్యాణం, ఆ పైన సుబ్బారావుగారి యెస్టేటు, యిలా వెళ్ళటంతో లైను దెబ్బతింది. కనుక, యేమైనా సరే, రేపు వచ్చే వాళ్ళన తేదీన, అంటే, ఆదివారం అంతా సకుటుంబ సమేతంగా, మా యింటికి భోజనాలకి రావాలి!" అన్నాడు ప్లిమత్ దిగుతూ.

"అలాగే! భాస్కర్ యెప్పుడో ఒప్పుకున్నాడు. వాడు మాటంటే, మాటే!" రామకృష్ణ అన్నాడు.

ఒరేయ్! ఇలా నా 'స్పోక్స్‌మన్'లా, నా తరపున మాట్లాడడం నాకేం బాలేదురా! మన్వేమో యిష్ట మొచ్చినట్లు ప్రోగ్రాములు పెట్టేస్తావు. వెంకోజీనేమో, ప్రోగ్రాములు ఒప్పేసుకుంటాడు! యెదుటి వాళ్ళకు వీలుందో, లేదో మీ కవసరం లేదురా!" భాస్కర్ కోప్పడ్డాడు.

"ఆదివారం యెక్కడున్నా, యెంత బిజీగా వున్నా భోజనం మానవు కదా! దీనికింత గొడవెందుకు! పద-పద! అందరం వచ్చే భోజనాలకి శర్మ యింటికి వస్తున్నాం!"వెంకోజీ తేల్చేశాడు. అంతా నిష్క్రమించారు.

** ** **

ఆదివారం మాస్టారు తప్ప, అంతా సకుటుంబంగా శర్మ యింటికి వచ్చారు.

శర్మ భార్య 'విచిత్ర' చాలా రకాల డిషెస్ తయారుచేసింది. ఒక్క మనిషి శ్రమపడి అన్ని రకాల వంటలు చెయ్యడం చిత్రంగానూ, ఆమె వండిన వంటలు విచిత్రంగానూ వున్నాయి.

భోజనాల వద్ద అంతా విస్తుపోయారు. "శర్మా! యేమిటీ విచిత్రం? ఇదేదో మాయాబజారు సినిమా ఘటోత్కచుడి భోజనంలా వుంది!" భాస్కర్ తల్లి అడిగింది.

"అది మా 'విచిత్ర' గొప్పతనం!" భుజా లెగరవేశాడు శర్మ. విచిత్ర చిన్నగా నవ్వుకుంది.

"శర్మా వాళ్ళింట్లో చికెన్ పలావు, ఫిష్ ఫ్రైలా!" భాస్కర్ విస్తుపోయాడు.

"అదే థ్రిల్! మాది ఆదర్శ వివాహం! కానీ నాతో పెళ్ళయిన దగ్గర్నించి, మా ఆవిడ ఈ కూరలు మానేసింది. అయితే, ఈవేళ, నా కోర్కెమీద, ఈ ప్రత్యేకమైన వంటలు చేసింది! యెవరికేం కావాలో అవి వేసుకోండి. శాఖాహారం, మాంసాహారం రెండూ వున్నాయి!"

గ్రేట్! వెరీ గ్రేట్‌రా, శర్మా! ఇంతకంటే, యింకేం చెప్పాలో తెలీడం లేదు" భాస్కర్ అన్నాడు.

భోజనాలయ్యాక తాంబూలాలేసుకొని, అంతా కబుర్లాడుతూ కూర్చున్నారు.

"మొన్న మీరు దాస్ యెస్టేట్‌కి వెళ్తే, అక్కడ కోతి లంకాదహనం చేసిందన్నాడు భాస్కర్. యేమిటా గొడవ?" భాస్కర్ తల్లిచేత అడిగించాడు.




"!యేమీ లేదు పిన్నిగారూ! కోతిక-కోతి బ్లడ్డే కదా వుంటుంది! అందువల్ల దాని గుణాన్ని చూపింది! కోతికి స్వతహాగా ఆలోచించే బుర్ర లేదు. యెవరైనా యేదైనా చెయ్యడం చూస్తే, అది కూడా అలా చెయ్యాలని ప్రయత్నించడం మనం 'కోతి-టోపీల వర్తకుడు" కథలో చదువుకున్నాం.

"టోపీల బుట్ట పక్కన బెట్టి, చెట్టుక్రింద నీడలో వర్తకుడు నిద్రపోతుంటే, ఆ చెట్టుమీదకి ఒక కోతుల గుంపు వచ్చింది. నిద్రపోయే వర్తకుడి నెత్తికి రంగుటోపీ వుండడం చూచి, అవి చెట్టుదిగి, బుట్టలోని టోపీలు తీసుకొని, తలా ఒకటి తగిలించుకొని చెట్టెక్కాయి. నిద్రలేచాక, కోతులు చేసిన కొంటెతనం గ్రహించాడు వర్తకుడు. వాటి నెత్తిన కుచ్చుటోపీలు చూచి నవ్వుకున్నాడు. మన భాస్కర్‌లాగే తెలివిగల ఆ వర్తకుడు ..." అంటూ వుండగా భాస్కర్ కయ్ మన్నాడు.

"హోర్నాయ్! మధ్యలో నన్నెందుకు లాగుతావు!"

"సరే సరే! సారీ!... అవి, మిగతా వారి వైపు తిరిగాడు వెంకోజీ". ఆ తెలివిగల వర్తకుడు తన టోపీని తీసి, అవి చూస్తుండగా దూరంగా విసిరి పారేశాడు. ఇంకేం వుంది! వెంటనే ఆ బుద్ధిలేని కోతులు కూడా, తమ నెత్తిన వున్న టోపీలను నేలమీదికి విసిరేశాయి! అతను వాటన్నిటినీ యేరుకొని, టాటా చెప్పాడు!

"అలాగే, రాజేష్ కూడా, బోనులో వున్న కోతి చూస్తూండగా, తుపాకీతో పిట్టలు కొట్టాడు. కాకపోతే, మనవాళ్ళంతా పేకాటలో వుండగా, నేను బోను దగ్గరకు ఆ తుపాకీని తీసుకెళ్ళి, ఎలా పట్టుకోవాలో, ఖెలా యేది నొక్కాలో చూపి, దానికి తుపాకీ యిచ్చినట్టే యిచ్చి యివ్వకుండా దూరంగా, దానికి కనిపించేలా పెట్టాను. మెల్లగా, బోను తలుపు తెరిచి, నా దారిన నేను వచ్చాను.

"దానికి తుపాకీ మీదే మనసుందేమో, బయటికి రాగానే, గబగబా వెళ్ళి తుపాకీ తెచ్చి, అది చూచినట్టే చేసింది!" అంటూ వోరగంట భాస్కర్‌కేసి చూచాడు.

"భలేవాడివి మొత్తానికి! ఇంకా నయం, అతని ప్రాణాలు పోయాయి కావు" భాస్కర్ తల్లి అంది.

"అవి ప్రాణాలు తీసే తూటాలు కావు లెండి!"

"అయినా, అలా ఎందుకు చేశారు మీరు?" భాస్కర్ భార్య అడిగింది.


"ఆ యెస్టేటు వారసుడు రాజేష్, ఒక ప్రక్క పక్షులని, జంతువులని పెంచుతున్నాడు. ఇంకో వంక,

నాటివి వేటాడుతున్నాడు. ఇదేవిట్రా అంటె, అది రాయల్ బ్లడ్డు! అది అంతే అన్నాడు మన భాస్కర్! ఆహా అనుకొని, అయితే కోతి బ్లడ్డు యెలా వుంటుందో మనవాడికి చూపించాలని అలా చెయ్యాల్సి వచ్చింది!" వెంకోజీ అన్నాడు.

"సంతోషంరా! మీ ముగ్గురి తెలివితేటలు నాకు బాగా అర్థమయ్యాయి! ఇక ఆపండి మీ తెలివితేటల ప్రదర్శన అంటూ లేచాడు భాస్కర్.

అంతా శర్మ దంపతులకి థాంక్స్ చెప్పి, బయల్దేరారు.

వచ్చే వెల రామకృష్ణ భోజనాలు కాబోలు! వాడేం చేస్తాడో మరి!" భాస్కరన్నాడు.




మీకు థ్రిల్లింగ్‌గా వుండాలంటే, వచ్చేనెల ఫస్టు వీక్‌లో రండి మరి! చూపిస్తా మన గొప్పతనం!" రామకృష్ణ అన్నాడు. అంతా నవ్వుకున్నారు.

** ** **

"డి. పి. టి. ఓ. స్వామి గారిల్లాండి అది?" ఫోన్‌లో అడిగారు. "అవును! మీ పేరేంటి?" ఆడకంఠం గదమాయించింది.

"నా పేరు 'ష్టరుగు'. ఇన్‌కంటాక్సాఫీసర్‌ని!"

ఆ మాటలు వినగానే స్వామిగారింట్లోని ఆడకంఠం కాస్త ఒణికింది. "ఆయన లేరండి! ఆఫీసుకి..."

"నాకు తెలుసు! కాస్త ఆయన గారి శ్రీమతిని పిలుస్తారా?"

"నేనేనండి! పేరు శివానందలహరి!"

"అమ్మా! లహరిగారూ! కాస్త మర్యాదగా మాట్లాడడం ఏ ట్యుటోరియల్ కాలేజీలోనన్నా నేర్పుతున్నారేమో తిరిగ్గా విచారించి, నేర్చుకోండి! మీ

డయేన్ని కంగారుపెట్టే మాలాంటి ఆఫీసర్లు కూడా వుంటారు! తెలిసిందా!"

"చిత్తం! మరేనండి! మీరు చెప్పినట్టే చేస్తా! మీ డిపార్టుమెంటు వారు మా యింటికి ఎప్పుడు 'రైడు' కొస్తారో కాస్త డేట్ చెబితే..." వినయంగా అడిగింది.

"నేనువ్వానా! మీకాభయ ముక్కర్లేదు! ఇప్పుడంత కన్నా ప్రాణాలమీది కొచ్చింది! మీ వారి జీపుకి యాక్సి డెంటైంది. ఉస్మానియాలో అడ్మిట్ చేశాం. బాగా దెబ్బలు తగిలాయి. డ్రైవర్ స్పాట్‌లోనే పోయాడు. మేజర్ ఆపరేషన్ చేస్తున్నారు. వెంటనే రండి!"

"అయ్యో నాదేవుడో!" అంది లహరి. తర్వాత ఫోన్ కిందపడిపోయింది.

** ** **

"డి. సి. టి. ఓ. స్వామిగారు కావాలండి!" ఫోన్‌లో అడిగారు. "ఆయన సి. టి. ఓ. ఆఫీసు కెళ్ళారండి. మీ రెవరు?"

"నా పేరు 'స్థరుగు'! ఇన్‌కంటాక్సాఫీసర్‌ని. స్వామిగారి భార్య శివనందలహరికి యాక్సిడెంట య్యింది. ఇప్పుడు మేము హాస్పిటల్‌కి తీసుకు పోతున్నాం. ఆయన రాగానే ఫీవర్ హాస్పిటల్‌కి రమ్మనండి. అక్కడ లేకపోతే ఉస్మానియాకి రమ్మ నండి! చాలా సీరియస్!" అని ఫోన్ పెట్టేశాడు, స్థరుగు.

శివానందం శోకాలు పెడుతూ యిరుగు-పొరుగులకు చెప్పి, వంటవాడు ఫ్లాస్కులు నింపి రాగానే భోజనం పెట్టమని తాళాలు పక్కింట్లో యిచ్చి,

"ప్రగతి!"

నా దేశంలో..
అవినీతి
ఏనుగంత.
ప్రగతి
దాని కన్నంత.

...హనీఫ్

ఆటోలో, మరో యిద్దరు పొరుగింటి ఆడవాళ్ళతో ఉస్మానియాకు బయల్దేరింది.

డి. సి. టి. ఓ. స్వామి గారు కబురు విని కుప్పలా కూలిపోయాడు. 'మావగారు ఆస్తుల్ని నీకు సగం, మీ తమ్ముడికి సగం రాస్తానన్నారే! ఇంతలోనే కొంప మునిగిందా శివానందం?' అని వాపోయాడు.

అంతలో అతని కుడిభుజమైన పాపయ్య, ఓదార్చి, జీపులో యెక్కించాడు. జీపులో యెక్కుతూనే స్వామి స్పృహకోల్పోయాడు.

"ముందు అయ్యగార్ని హాస్పిటల్లో చేర్చాలి! త్వరగా పోనియ్యి" అన్నాడు పాపయ్య. జీపు సాగింది.

** ** **

డి. సి.టి. ఓ. గారిల్లు, పక్కిల్లు తాళాలు వేయబడి వున్నాయి. ఇవతలింటికి వచ్చాడు 'స్థరుగు'. తలుపు కొట్టాడు. ఎవరో ఓ కాలేజీ ప్రాయం వున్న పిల్ల తలుపు తీసింది. స్వామిగారికి పెద్ద ఆపరేషన్ అయ్యిం దని, అమ్మగారు పందుకోను, రెండు దిళ్ళు, దుప్పట్లు తెమ్మన్నారన్నాడు.

ఆ పిల్ల ఓ క్షణం ఆలోచించింది. 'ఆయన ఉంటాడో- పోతాడో' అనుకొని, తాళాలు తెచ్చి యిస్తా రమ్మంది.

"నేను తీసుకుంటానమ్మా! నాకు చెప్పిందా అమ్మగారు. నేను మీకు పరాయివాడ్ని. పైగా మీరు వంటరిగా ఆ యింట్లోకి రావడం మంచిది కాదు!" అని, ఆమె వంక చూశాడు.

పిల్ల భయపడ్డది. 'నిజమే' అనుకొని, "త్వరగా తాళాలు తెచ్చియ్యి! నేనిక్కడే నిలబడతా!" అంది.

"అలాగే!" తాళాలు తీసుకెళ్ళి, డి. సి. టి. ఓ. గారి లెక్కలేని సంపదని, జాగ్రత్తగా దుప్పటి, దిళ్ళ మధ్య పేర్చుకొని, భద్రంగా యింటికి తాళాలు వేసి, తిరిగి అక్కడ నిలబడి, నవల చదువుకుంటున్న అమ్మాయి కిచ్చి, "ఇల్లు జాగ్రత్తమ్మా" అని శలవు తీసుకున్నాడు.

** ** **

పోలీసు స్టేషన్‌కి రిపోర్టు వచ్చింది. కమిషనర్ భాస్కర్‌కి కూడా తన హాయాంలో యిలా జరగడం కష్టం కలిగించింది.

మర్నాడు పోలీసు కమీషనర్ భాస్కర్‌కి ఒక రిజిష్టర్డ్ కవరు వచ్చింది. ఆ రైటింగ్ తనకు యెక్కడో చూసిన గుర్తు. "స్థరుగు, 786, గోల్కొండ మైన్ రోడ్డు, హైదరాబాద్." యెవరబ్బా యీ 'స్థరుగు'? కవరు ఓపెన్ చేశాడు.

*

పై వారం

సైనికస్కూలు-కోరుకొండ 1986 ప్రవేశ పరీక్షలు
1986 ఫిబ్రవరిలో 6వతరగతి ప్రవేశ పరీక్షలు జరుగును.
'క్లాసులు జరుగుచున్నవి'
బాలుని వయస్సు ఆ సం॥ జూలై 1వ తేదీ నాటికి 10-12 సం॥ మధ్య నుండవలెను.
రక్షణశాఖ, సైనిక, మాజీసైనిక ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులము, షెడ్యూలు జాతులు వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.
కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించబడి చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నిక గన్న
దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యాసంస్థ

స్థాపితము: 1962. ఫోన్: 22084
శ్రీవిద్యావిహార్
(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)
లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు-522006
బ్రాంచి: దాసరివారివీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు
తెలుగు మీడియంలో క్లాసులు కలవు.
PRAGATHI

నూతన యవ్వనం పొందండి
సంతానవంతులు కండి!
చర్మవ్యాధులనుండి
విముక్తులు కండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స!
పోస్టు ద్వారా చికిత్స కలదు.
క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు
*ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ — 521 301
ఫోన్స్: ఆఫీసు: 522 నివాసం: 540